A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 73 గురువారం - సెప్టెంబర్ 14 2023 పేజీలు 4. వేల :4 /

## రూ.1 ఖర్చు లేకుండా ప్రజలకు వైద్యం అందిచటమే

# ప్రభుత్వ లక్ష్యం: సీఎం

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి సెప్టెంబర్ 13:

తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సీఎం జగన్ వర్చువల్ గా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అనే అంశంపై ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ రూపొందించిన బ్రోచర్ ను సీఎం జగన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి విడదల రజిని, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష తరహాలోనే ఈ ఆరోగ్య సురక్షని కూడా చేపట్టాలని సీఎం పిలుపునిచ్చారు. సురక్ష తరహాలో ప్రతి ఇంటికి వెళ్లి, వారి సమస్యలను తెలుసుకోవాలని, ప్రతి గ్రామంలో ఒక నిర్ణీత రోజున గ్రామ ప్రజలకు మంచి జరిగేలా హెల్త్ క్యాంపు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. సురక్ష ద్వారా ప్రతి ఇంట్లో జల్లెడ పట్టి, ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలని అధికాలకు సీఎం తెలిపారు. వాటికి పరిష్కారమిచ్చే గొప్ప బాధ్యతను మనం తీసుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు.

మనం నిర్వహించే గ్రామ శిబిరాల్లో స్థానికలుకు అవసరమైన పరీక్షలు చేసి, మందులు, కళ్లద్దాలు ఇచ్చే బాధ్యత కూడా తీసుకుంటున్నామని సీఎం అన్నారు. "ఈ కార్యక్రమం ద్వారా



గ్రామంలో ప్రతి ఇళ్లు కవర్ కావాలి. క్రానిక్ పేషెంట్ల ఉన్న ఇళ్లను మరింత ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుని పనిచేయడంతో పాటు వారిని చేయిపట్టుకుని నడిపించాలి. అలా జల్లెడ పట్టిన గ్రామంలోని సమస్యలను తెలుసుకుని ఫ్యామిలీ డాక్టర్ విలేజ్ క్లినిక్ ద్వారా వాటిని పరిష్కరించాలి. ఒకవైపు తనిఖీలు చేస్తూనే మందులు కూడా ఇస్తాం. ఇది చాలా పెద్ద మార్పు. దీనికి సంబంధించిన బాధ్యత మీరు తీసుకోవాలి" అని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, రక్తహీన, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడే వారిని గుర్తించి వారికి తగిన చికిత్స చేయాలని సీఎం సూచించారు. సెప్టెంబర్ 30న ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, రూ.1 ఖర్చు లేకుండా ప్రజలు వైద్యం అందించటమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.

## రేపు చంద్రబాబును కలవనున్న పవన్.



3

## జైల్లో చంద్రబాబును కలిసిన న్యాయమూర్తి సిద్దార్థ లూద్ర.




4



## చంద్రబాబుకు మద్దతు పలికిన ఐటీ కంపెనీల ఉద్యోగులు.

ఆంధ్ర ప్రగతి హైదరాబాదు సెప్టెంబర్ 13:

హైదరాబాదులో పని చేసే ఐటి ఉద్యోగులు చంద్రబాబుకు సరైన టైంలో మద్దతు పలికారు. అయామ్ విత్ బాబు అని విప్రో సర్కిల్లో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా విప్రో సర్కిల్లో అన్ని ఐటి కంపెనీ లకు చెందిన ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఒక్కసారిగా హడావుడి ప్రారంభమైంది. పోలీసులు కూడా ఊహించలేకపోయారు. అందరూ శాంతియతంగా నిరసన ప్రదర్శన చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఐటీ ఉద్యోగుల నిరసన ఒక్క సారిగా హాట్ టాపిక్ గా మారింది. అంతకంతకూ నిరసనకు వచ్చే వారి సంఖ్య పెరిగిపోవడంతో పోలీసులు హడావుడి వారిని అక్కడ్నుంచి పంపించేందుకు ప్రయత్నించారు. ఐటీ ఉద్యోగుల్ని ఎవరూ ఆర్గనైజ్ చేయకపోవడంతో ఐయమ్ విత్ బాబు అనే వారే ప్రింట్లు తీసుకుని ప్లకార్డులు తీసుకుని రావడం.. వారికి చంద్రబాబుపై ఉన్న అభిమానాన్ని బయట పెట్టింది. చంద్రబాబు అక్రమ అరెస్ట్ వ్యవహారంలో . ఇప్పటికే యువతలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. యువత కోసం చేపట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేయడం .. అందులో రూపాయి కూడా అవినీతి జరిగినట్లుగా ఆధారాలు లేకపోవడంతో యువత రగిలిపోతున్నారు. అధికారం చేతుల్లో ఉంటే.. క్రిమినల్స్ ఇంత ఘోరంగా వ్యవహరిస్తారా అని మండి పడుతున్నారు. ఏపీలోనూ ఈ ఉద్యమాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు పెరుగుతూండటం.ప్రభుత్వానికి కూడా ఇబ్బందికరంగా మారుతోంది.




## కత్తి తీసి పోరాటం చేయడమే సరైనది.

### -సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్ర.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 13:

ఏపీలో సంచలనం సృష్టించిన సిల్క్ స్కాం కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే అయితే ఈ కేసులో చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. చంద్రబాబు నాయుడు రిమాండ్ పిటిషన్ కొట్టివేయాలంటూ సిద్ధార్థ లూథ్రా ఏసీబీ కోర్టులో వాదనలు వినిపించారు. చంద్రబాబును విడుదల చేయాలని వాదనలు వినిపించారు. కానీ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. పోనీ చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్‌లోనైనా సక్సెస్ అవుతారని అంతా భావించారు. కానీ అది సాధ్యం కాలేదు. చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టివేసింది. దీంతో సిద్ధార్థ లూథ్రా తీవ్ర నిరాసకు లోనైనట్లు తెలుస్తోంది. మరోవైపు బుధవారం చంద్రబాబు నాయుడుకు సంబంధించి మూడు కేసుల్లో హైకోర్టులో విచారణ జరిగింది.

ఈ మూడు కేసుల్లోనూ విచారణను వాయిదా వేసింది హైకోర్టు. అయితే కస్టడీ విషయంలో చంద్రబాబుకు మాత్రం స్వల్ప ఊరట లభించింది. ఇలాంటి తరుణంలో సిద్ధార్థ లూథ్రా చేసిన ట్వీట్ ఆసక్తికరంగా మారింది. 'అన్ని విధాలుగా ప్రయత్నించినప్పుడు ఇంకా న్యాయం కనుచూపు మేరలో లేదు అని తెలిసినప్పుడు...కత్తి తీసి పోరాటం చేయడమే సరైనది' అని గురు గోవింద్ సింగ్ వ్యాఖ్యలను లూథ్రా ట్విటర్‌లో షేర్ చేశారు. ఈరోజు ఇదే మా నినాదం అంటూ లూథ్రా ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై నెటిజన్లు స్పందిస్తున్నారు. మీరే గెలుస్తారంటూ నెటిజన్లు మద్దతుగా కామెంట్స్ చేస్తున్నారు.

## 4వేల గ్రామాలలో రీసర్వే పూర్తిచేసిన రాష్ట్రంగా

# ఎపి రికార్డు.

-సర్వే , సెటిల్ మెంట్, భూమి రికార్డులు కమీషన్ సిద్దార్ధ జైన్.

- అనేక రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిన ఏపీ రీసర్వే ప్రాజెక్ట్.

-భూ హక్కు పత్రంతో భద్రత నిర్ధారణ, భూ రక్షా సర్వే రాళ్ళు ద్వారా సరిహద్దు భద్రత.

-సెప్టెంబర్ 30 నాటికి 25.31 లక్షల స్టోన్స్ ప్లాంటేషన్స్, 8.5 లక్షల భూ హక్కు పత్రాలు.

-అన్నిగ్రామ సచివాలయాలలో అక్టోబరు 15 నాటికి రిజిస్ట్రేషన్లు ప్రారంభించేలా చర్యలు.

4



# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా రిలే నిరాహార దీక్షలు.

## - బాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే అరెస్ట్ - మాజీ ఎమ్మెల్యే భూమా




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 13:.
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్ చేసినట్లు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. నంద్యాల పట్టణం ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుపై ఆదరణ పెరుగుతుందని, ఆయన సభలకు వస్తున్న జనాన్ని చూసి వైకాపా నాయకులు అక్రమంగా చంద్రబాబును అరెస్ట్ చేశారని ఆరోపించారు. మొన్న జరిగిన బందును పాటించిన స్కూలు యాజమాన్యానికి బులియన్ మధ్య అసోసియేషన్ తదితర సంఘాలకు బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు బంద్ ను విఫలం చేయాలని చూసినా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ రోడ్లపై టైర్లు కాల్చి బందును విజయవంతం చేశారన్నారు. జాతీయ మీడియా చంద్రబాబుకు మద్దతుగా నిలిచిందని పేర్కొన్నారు. సిమెన్స్ కంపెనీ కేవలం 10 శాతం మాత్రమే ప్రభుత్వం డబ్బులు తీసుకొని మిగిలిన 90% వారే నిధులను ఖర్చు చేశారని, తమ వద్ద వాటన్నింటికీ లెక్కలు ఆధారాలతో సహా ఉన్నాయని తెలిపినా కేవలం కక్షపూరితంగానే చంద్రబాబును అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఐఏఎస్ అధికారులు పీవీ రమేష్ తదితరులు చంద్రబాబుకు ఎటువంటి సంబంధం లేదని తెలిపినా పట్టించుకోలేదన్నారు. జగన్ ప్రభుత్వం టెండర్ పిలవకుండానే బైజుస్ సంస్థకు ట్యాబ్ లు ఇచ్చే కాంట్రాక్ట్ కట్టబెట్టిందని, ఇది అక్రమం కాదా అని నిలదీశారు. తాము చేస్తే ఒప్పు, ఇతరులు చేస్తే తప్పా అని ప్రశ్నించారు. ఎన్ని కోట్లు జగన్ కు ముడితే టెండర్ పిలవకుండా బైజూస్ సంస్థకు కట్టబెట్టారని నిలదీశారు. సాక్షాత్తు నంద్యాల ఎమ్మెల్యే ఒక ఇంటర్వ్యూ లో అర్నాబ్ గోస్వామి అడిగిన ప్రశ్నకు తమ వద్ద సాక్ష్యాలు లేవని, కేవలం విచారించేందుకే అరెస్ట్ చేశామని తెలపడం నిజం కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబును అరెస్ట్ చేసినంత మాత్రాన టిడిపి కార్యకర్తలు, నాయకులు భయపడతారని అనుకుంటే అది వారి భ్రమేనని, రెట్టంపు ఉత్సాహంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు పని చేస్తారన్నారు. ఈ రిలే నిరాహార దీక్షల్లో ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ మౌలానా , మాజి ఏపీఐసీ చెర్మన్ ఏవి సుబ్బారెడ్డి గారు, టిడిపి కౌన్సిలర్లు,వార్డ్ ఇంచార్జిలు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటలకి దీక్షను విరమింప జేసిన మాజీ మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరూక్

# మన దేశ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉంది.



ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 13:.
సెప్టెంబర్ 13 బుధవారం నాడు పాణ్యం లోని ఏపీ మాడల్ స్కూల్ మరియు కస్తూరిబా పాఠశాలల యందు మొక్కలు నాటే కార్యక్రమం మరియు అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి అనీస పాష గారు బాలికలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల పిల్లల బాధ్యతగా ఉంటూ, మంచిగా చదువుకోని సమాజంలో ఒక ఉన్నతమైన స్థానాన్ని సొంతం చేసుకొని సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించాలని శ్రీమతి అనీస పాష గారు కోరారు.అలాగే పిల్లలు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు చేసుకోవాలి మన దేశ సంస్కృతిని మర్చిపోతున్నారు అని,మన దేశ ఉనికి చాలా గొప్పదని,మన కట్టు బొట్టు వలన మన భారత దేశ ప్రత్యేకతను అన్ని దేశాలు ఇష్టపడుతున్నాయి అని, కాబట్టి మనం మన దేశ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.తర్వాత విద్యార్దులు అడిగినా ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.బాలికలు తమ హక్కుల కోసం పోరాడాలని, అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది అన్నారు, కార్యక్రమం లో అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కళ్యాణీ గారు మరియు మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ దినేష్ బాబు, మరియు కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ లలిత గారు, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలిచిన నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత.





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 13:
బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట ప్రాంతంలోని పేదప్రజల ఇల్లులు కాలీ చేయించాలని రకరకాల ప్రయత్నాలు చేస్తు బెదిరించి ఇబ్బందులు చేస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం ,ఈ క్రమంలో ప్రజలను బెదిరించి ఆధార్ కార్డులు తీసుకుని వాటి ఆధారంగా కుంది నది పక్కన ఇళ్ల స్థలం వచ్చింది ఇల్ల పట్టాలు తీసుకుని ఇల్లు ఖాళీ చేయండి లేదంటే జెసిబి లతో వచ్చి అన్ని పడగొడితే ఇంట్లో సామాన్లు విమానాన్ని నాశనమైతే మీ మంచి కోరి చెబుతున్నాం. కావున ఇకనుంచి పట్టాలు తీసుకొని రేపు ఎల్లుండి ఖాళీ చేయండి అంటూ ప్రజలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మాకు పట్టలు వద్దు బ్రో అని పేద ప్రజలు మొత్తుకుంటున్నా తరచూ రెవెన్యూ వాళ్లు మున్సిపాలిటీ వాళ్ళు వార్డు కౌన్సిలర్లు వీఆర్వోలు అంట టౌన్ ప్లానింగ్ లో ఆఫీసర్లంట పోయి వారిని ఇళ్లల్లోకి చొరబడి భయభ్రాంతులకు గురి చేయడము ఆడవాళ్ళ పట్ల అమర్యాదగా ప్రవర్తించడం చేస్తున్న తరుణంలో ప్రజలు తిరుగుబాటు మొదలైంది. ఈ విషయంలో నవ జ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత శ్రీ పల్ల బాలామద్దిలేటి జోక్యం చేసుకొని ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం అనగా హైకోర్టులో నడుస్తుంది మీరు ఎలా వస్తారు కోర్టు మమ్ములను కాల్ చేయమని ఆదేశాలు ఇస్తే మీకు శ్రమ లేకుండా మేమే కాల్ చేస్తాం. అంతవరకు మమ్మల్ని ఇబ్బంది పెట్టొద్దు అంటూ వాదించడంతో అక్కడి నుంచి అధికారులు వెళ్లిపోవడం జరిగింది. ఈ సందర్భంగా బాలమదిలేటి గారు అధికారులకు చెప్పడం ఏమనగా గుడిసెబాటు ఎదురుగా ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాన్ని ఇచ్చినచో వెళ్లి అక్కడ ఇల్లు వేసుకుంటారు లేదా ఉదయానంద్ హాస్పిటల్ వెనుక పక్క ఉన్న స్థలంలో ప్రజలకు ఇల్లు ఇచ్చిన సో అక్కడ వెళ్లి నివాసం ఉంటూ వారి జీవనాన్ని కొనసాగిస్తారు. అంతేగాని కుందునది పక్కలో స్థలం ఇస్తే కుందునదిలో చేపలు పట్టుకొని బ్రతకాలిన కాస్త ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఆలోచించి పేద ప్రజల కడుపు కొట్టడం మానుకొని వారి వీళ్ళని వాళ్ళకే రిజిస్టర్లు చేయండి. లేదా గుడిసెపట్నం స్థలం ఇవ్వవలసిందిగా కోరడమైనది అన్నారు.



# మానవ దృక్పథంతో స్పందించిన చిన్ననాటి స్నేహితులు.

**-రెండు ప్యాకెట్ల సోనా బియ్యం కిరాణం సరుకులు మృతుడి కుటుంబానికి పంపిణీ.**

**-మృతుడి బిడ్డకు బ్యాంకులో రూ 30,000/- ఫిక్స్ డ్ డిపాజిట్.**

ఆంధ్ర ప్రగతి వెలుగోడు సెప్టెంబర్ 13:
నంద్యాల జిల్లా వెలుగోడు పట్టణవాసి బండి సామేలు ఇటీవల కాలంలో కాలేయం చెడిపోయి కామెర్లతో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇంటి యజమానిని కోల్పోయి కుటుంబం దిక్కుతోచినటువంటి స్థితిలో కుటుంబం గడపటం చాలా కష్టమైన పరిస్థితుల్లో చిన్ననాటి స్నేహితులు ఔదార్యం చూపించి కుటుంబ ఖర్చులకు రెండు ప్యాకెట్లు సోనా బియ్యం, కిరాణం సరుకులు అందజేశారు. మృతుడి పిల్లలు స్కూల్లో చదువుతుండగా సంవత్సరం పాటి స్కూల్ ఫీజును చెల్లించి స్నేహితులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అదేవిధంగా శ్రీ నారాయణ విద్య విహార్ పాఠశాల కరస్పాండెంట్ గంజి రాజశేఖర్ ఆధ్వర్యంలో మృతుని యొక్క చిన్ననాటి స్నేహితులు కిరణ్, చంద్ర, రాణి, రఫిక్, గంగాధర్ లు రూ 30,000/- నగదు పిల్లల పేరు మీద బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తామని కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మానవ దృక్పథంతో స్పందించిన చిన్ననాటి స్నేహితులకు పలువురు ప్రశంశలను అందజేశారు. ఇంకా మానవ దృక్పథంతో దాతలు స్పందించాలని కోరారు

# లంచము తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన అవినీతి చేప.



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు సెప్టెంబర్ 13:
నంద్యాల జిల్లా మిడుతూరు మండలము జలకనూరు గ్రామానికి చెందిన వెంకట రమణయ్య తన ముగ్గురు కూతుర్ల పేరిట తన భూమిని దాన విక్రయముగా రిజిస్టరు చేయించాడు. సదరు భూమిని తన పేరు నుండి వారి పేర్లపై ఆన్లైన్ నందు మార్పు చేసి పాసు బుక్కులు ఇవ్వడానికి గాను వీఆర్వో వెంకట రమణా రెడ్డి అనే ఫిర్యాదు ధారుడైన వెంకట రమణయ్య అనే వ్యక్తి నుండి 10000/- రూపాయలు లంచము ఆశించి ముందుగా 3000/- రూపాయలు తీసుకుని మిగిలిన 7000/- రూపాయలు లంచము మిడుతూరు గ్రామంలోని తన ప్రైవేటు కార్యాలయము నందు తీసుకుంటూ ఉండగా బుధవారము నాడు ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఈ దాడులలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు తేజేశ్వర్ రావు, వెంకట కృష్ణారెడ్డి, ఇంతియాజ్ అహ్మద్, కృష్ణయ్య, వంశినాథ్ మరియు సిబ్బంది పాల్గొన్నారని కర్నూలు ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి తెలియజేశారు.

ప్రజలకు ఏసీబీ డీఎస్పీ విజ్ఞప్తి
మీ చట్టబద్దమైన పనిని చేయడానికి ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచము ఆశిస్తే ముందుగా 14400 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి గాని 14400 మొబైల్ ఆప్ ద్వారాగాని సమాచారమును అందించగలరు. సదరు లంచగొండి అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని కర్నూలు ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి కోరారు.

## నిరుపేద బామ్మ అంత్యక్రియలకు 10000/- సహాయం అందించిన యువ కేర్ సేవా సైనికులు.



ఆంధ్ర ప్రగతి గిద్దలూరు సెప్టెంబర్ 13:
గిద్దలూరు లోని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో2019 లో, షేక్ బాషా గారి దర్శకత్వంలో గుర్రం విజయభాస్కర్ నిర్మించిన ఎవరు అనాథ అను సందేశాత్మక లఘు చిత్రం లో నటించిన బామ్మ ఆల్లురమ్మ కొద్దిరోజుల నుండి అనారోగ్యం తో బాధ పడుతూ కన్నుమూయగా...నిరుపేద బామ్మకు దహన సంస్కారాలు నిర్వహించడానికి ఆర్థిక సహాయం అవసరం ఉందని యువ కేర్ సభ్యుడు జనార్ధన్ అధ్యక్షుడు ఆరీఫుద్దిన్ ను సంప్రదించారు.
ఎవరు అనాథ లఘు చిత్రం లో సామాజిక బాధ్యత వహిస్తున్న స్వచ్ఛంద సంస్థగా పాత్ర పోషించినయువ కేర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తమ వంతు బాధ్యతగా భావించి దాతల సహకారంతో 10000/- రూపాయలను సేకరించి దహన సంస్కారాలకు అందించడం జరిగిందని అధ్యక్షుడు ఆరీఫ్ తెలిపారు.యువ కేర్ సేవా సైనికులు చేసిన సహాయానికి ఇరుగూ పొరుగూ వారు, పలువురు మేధావులు పట్టణ పెద్దలు అభినందిస్తున్నారు.
కార్యక్రమంలో యువ కేర్ సేవా సైనికులు జనార్ధన్,రవి,మాలిక్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. 7386642536

# జగన్‌కు నచ్చితే స్కీము నచ్చకపోతే స్కామా?

## - భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 13:
వైసిపి ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి ఏ విధంగా సెల్ఫీ డబ్బా కొట్టుకుంటున్నాడో యావత్ భారతదేశం అంతా చూస్తుంది అన్న టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి .70 సంవత్సరాలు పైబడిన వ్యక్తి ,సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి రెండు రోజులపాటు నిద్ర కూడా లేకుండా చేసిన ఈ సైకో వైసిపి ప్రభుత్వం అన్న భూమా విఖ్యాత్ రెడ్డి.చంద్రబాబు నాయుడు ఏ స్కాంమ్ చేయలేదు ఇది కేవలం జగన్మోహన్ రెడ్డి స్కీము మాత్రమే ఇది స్కాంమ్ కాదు జగన్ స్కీము అన్న భూమా విఖ్యాత్ రెడ్డి.ఇది నిజంగా స్కాంమ్ అయి ఉంటే ఇప్పటికీ సెంటర్లు నడుస్తున్నాయి ఇడుపులపాయలో కూడా దీనికి సంబంధించిన సెంటర్ ఉంది మరి స్కామ్ అయి ఉంటే ఈ సెంటర్లు ఎలా నడుస్తాయి అని ప్రశ్నించిన భూమా విఖ్యాత్ రెడ్డి.జగన్ మోహన్ రెడ్డి గారికి నచ్చితే స్కీమ్ నచ్చకపోతే స్కామ్ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేశారు చంద్రబాబు నాయుడు కి ఈ స్కామ్ కు ఎటువంటి సంబంధం లేదు అని ప్రశ్నించిన భూమా విఖ్యాత్ రెడ్డి .

ఎటువంటి ఆధారాలు లేకుండానే మాజీ ముఖ్యమంత్రి ఎన్ ఎస్ జి భద్రత కలిగిన చంద్రబాబునాయుడు నే అరెస్ట్ చేస్తే మరి సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించిన భూమా విఖ్యాత్ రెడ్డి.

ఈ స్కీమ్ కు ఆమోదం తెలిపిన వారు ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వానికి సలహాదారులుగా ఉన్నారు మరి వారిని ఎందుకు వారిపై చర్యలు తీసుకోలేదని సూటిగా ప్రశ్నించిన భూమా విఖ్యాత్ రెడ్డి.

14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేశారని ఆనందంతో సిగ్గు లేకుండా వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు టాపాకాయలు పేల్చుకుంటూ స్వీట్లు పంచుకోవడం సిగ్గుచేటు అన్న భూమా విఖ్యాత్ రెడ్డి. రోజా కి రాజకీయ బిక్ష పెట్టింది చంద్రబాబు నాయుడు గారి అది మర్చిపోయి సిగ్గు లేకుండా ఏదో వాగుతున్నారు.

అక్రమంగా అరెస్టు చేస్తారా అని ప్రశ్నించే వారిని గొంతు నొక్కుతాం అనుకుంటే ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరు కార్యకర్తల్లో కసి పెరుగుతుందే కానీ ఎవరు భయపడరు అన్న భూమా విఖ్యాత్ రెడ్డి.

చంద్రబాబు నాయుడుకి న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటాం భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.



# చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పాణ్యం లో నిరాహార దీక్షలు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 13:
టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఈరోజు పాణ్య%శీ% నియోజకవర్గ%శీ% పాణ్య%శీ% మండల కేంద్రం టీడీపీ కార్యాలయం ఆవరణ లో పాణ్య%శీ% మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు టీడీపీ అభిమానులు మరియు భారీ ఎత్తున మహిళలు స్వచ్ఛందంగ తరలి వచ్చి రిలే నిరాహార దీక్ష లో కూర్చొని మద్దతు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలపరిధిలోని వివిధ గ్రామాలకు సంబందించిన వారు శేఖర్ రెడ్డి,అమర సింహ రెడ్డి, కొనిదేడు రామ్ పుల్లారెడ్డి, శివశంకర్ రెడ్డి, దుబాయ్ శ్రీను, టౌన్ నాయకులు రంగా రమేష్, సుబ్బయ్య, రమణ మూర్తి,మరి కొందరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డోన్ లో సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి.

## -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 13:
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19 వ తేదీ డోన్ పట్టణానికి రానున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సియం పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని శాఖల జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రిష్ణగిరి మండలం లక్కసాగరం వద్ద 74 చెరువులకు నీటిని నింపే పంప్ హౌస్ ప్రారంభోత్సవ అనంతరం డోన్ పట్టణంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. ఇందుకు సంబంధించి సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు పనులు చేపట్టి సీఎం పర్యటనను సాఫీగా విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగా చేపట్టి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి బహిరంగ సభ వేదిక వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కలెక్టర్ సూచించారు.

హెలిప్యాడ్ ల్యాండ్ అయ్యే ప్రదేశంలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి దుమ్ము లేయకుండా వాటరింగ్ పెద్దఎత్తున చేయాలని ఆర్ అండ్ బి, అగ్నిమాపక అధికారులను ఆదేశించారు.

విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. గ్రీన్ రూమ్, సభా వేదిక, విజిటర్స్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలలో కల్తీ లేకుండా జాగ్రత్తగా చెక్ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సభా వేదిక ప్రాంతంలో ప్రాపర్ గా త్రాగునీటి వసతి, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని డోన్ మున్సిపల్ కమిషనర్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఆర్టీవో శివారెడ్డి, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ డిసిహెచ్ఎస్ జఫ్రుల్ల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డోన్ ఆర్డిఓ వెంకటరెడ్డి, సంబంధిత మండలాల తాసిల్దారులు, ఆర్అండ్బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి ఇతర జిల్లాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు చంద్రబాబును కలవనున్న పవన్.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 13:
ఏపీ సిల్క్ డెవలప్మెంట్ స్కాంలో అరెస్టై ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును రేపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలవనున్నారు. గురువారం సాయంత్రం 4 గంటలకు వీరిద్దరి భేటీ జరగనుంది.

ఇకపోతే.. చంద్రబాబు నాయుడు అరెస్టు, రిమాండ్, ఈ సందర్భంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ నాయకుడు నారా లోకేష్ కు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఫోన్ చేశారు. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని ఆయనకు సూచించారు. ఏపీ సీఎం జగన్ నియంతంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజల కోసం పోరాడుతున్న ప్రతిపక్ష నాయకుడిని ఇబ్బంది పెట్టడం జగన్ కు పరిపాటిగా మారిందని దుయ్యబట్టారు. ప్రతిపక్ష నేతపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు. ఈ నియంత పాలనపై ఐక్యంగా పోరాడుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. దీనికి లోకేష్ అంగీకరించారు. తనకు ఫోన్ చేసి ధైర్యం చెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబుకు నా మద్ధతు కొనసాగుతుంది.. అన్నిదారులూ క్లోజ్ , అందుకే రోడ్డుపై పడుకున్నా పవన్‌కాగా.. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో సోమవారం ఏపీ బంద్ కు పిలుపునిచ్చిన టీడీపీకి అంతకు ముందు జనసేన మద్దతు ఇచ్చింది. ఈ విషయాన్ని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ మేరకు జనసేన తన ట్విట్టర్ హ్యాండిల్ లో ఓ పోస్టు పెట్టారు. " పత్రిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ సోమవారం తలపెట్టిన రాష్ట్ర బంద్ కు జనసేన పార్టీ సంఘీభావం ప్రకటిస్తోంది. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా జరిగిన ఈ అరెస్టును జనసేన పార్టీ ఇప్పటికే ఖండించింది." అని పేర్కొన్నారు. " రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజా కంటక చర్యలకు పాలక పక్షం ఒడిగడుతోంది. ప్రజాపక్షం వహిస్తూ.. మాట్లాడే ప్రతిపక్షాలపై రాజకీయ కక్ష సాధింపుతో వైసీపీ ప్రభుత్వం కేసులు, అరెస్టులతో వేధింపులకు పాల్పడుతోంది. ఈ అప్రజాస్వామిక చర్యలను జనసేన ఎప్పుడూ నిరసిస్తుంది. రేపు జరగబోయే బంద్‌లో జనసేన శ్రేణులు శాంతియుతంగా పాల్గొనవల్సిందిగా కోరుతున్నాను." అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు

# ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ డిస్పెన్సరీని ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని.

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 13:
బనగానపల్లె నియోజకవర్గ ప్రభుత్వ ఉద్యోగుల మరియు విశ్రాంత ఉద్యోగులకు ఇకనుంచి బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలోనే సేవలు అందించనున్న వైయస్సార్ ప్రభుత్వం.వారంలో ఆరు రోజులపాటు ఒక్కొక్క రోజు ఒక్కొక్క విభాగంపై వైద్య చికిత్స అందించనున్న వైద్యులు.

ఆరోగ్యశ్రీ తరహాలోనే ప్రభుత్వ ఉద్యోగులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ వైద్య చికిత్సలు.సెప్టెంబర్ నెల నుంచి పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆయుష్మాన్ భవ వైద్య సేవలు.

ఆరోగ్య మిత్ర ల సమన్వయ లోపంతోనే లేకపోవడంతోనే పేదలకు ఆరోగ్యశ్రీ పథకం గురించి అవగాహన లేకుండా పోయింది.రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తుంది.క్షేత్రస్థాయిలో ఆరోగ్య మిత్రాల సహాయ సహకారాలు పేద ప్రజలకు అందించాలి.బనగానపల్లె పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఉద్యోగుల మరియు విశ్రాంత ఉద్యోగుల కొరకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీం డిస్పెన్సరీని బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గారు ప్రారంభించారు. అనంతరం డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ప్రతినిధులతో ఆరోగ్యమిత్రాలు ప్రజలకు ఎటువంటి సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకోవడమే కాకుండా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రభుత్వ డాక్టర్లతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఎలాంటి ప్రభుత్వ సేవలు అందిస్తున్నారు అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి డాక్టర్స్ తో కూడా కులంకుశంగా తెలుసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నేటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు కూడా ఎంప్లాయిస్ హెల్త్ స్కీం డిస్పెన్సరీని ప్రారంభించడం జరిగిందని వారంలో ఆరు రోజుల పాటు ప్రతిరోజు ఒక విభాగం వారు ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. వీటిని బనగానపల్లె నియోజకవర్గం లోని ప్రభుత్వ,విశ్రాంత ఉద్యోగుల తో పాటు ఇతర నియోజకవర్గ ప్రభుత్వ,విశ్రాంత ఉద్యోగులు కూడా ఇక్కడ సేవలను పొందవచ్చని తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ప్రతినిధులతో మాట్లాడుతూ ఆరోగ్య మిత్రాల పనితీరు ప్రభుత్వ ఆసుపత్రిలో సరిగా ఉండడం లేదని దీనివల్ల పేద ప్రజలు వారికి వచ్చినటువంటి జబ్బులకు ఎక్కడ చికిత్స అందించుకోవాలో తెలియక డబ్బులు ఖర్చు పెట్టుకోవడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం 2000 వేలకు పై జబ్బులకు ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్య చికిత్సలు అందిస్తున్నప్పటికీ ఆరోగ్య మిత్రా ల సమన్వయ లోపంతో ప్రజలు తెలియక ఆసుపత్రిలో డబ్బులు ఖర్చు పెట్టుకోవడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి ఇప్పటికైనా ఆరోగ్య మిత్రాలు ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చే ఔట్ పేషెంట్లకు కనపడేటట్లు వారు ఒక స్టాండ్ ను ఏర్పాటు చేసుకోవాలని అక్కడి నుంచి ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు.

ఈ కార్యక్రమం లో ఏపీ ఎన్జీవోస్ బనగానపల్లె నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు నల్లగట్ల శ్రీనివాసులు, సెక్రెటరీ అల్తా హుస్సేన్ ,జాయింట్ సెక్రెటరీ దాదావలి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, రిటైర్డ్ టీచర్స్, బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ సుజాత, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ నిరంజన్, పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఓ. లలిత, డాక్టర్ మంగ్యా నాయక్, జనరల్ ఫిజీషియన్ విభాగానికి చెందిన డాక్టర్ ఎం శైలజ, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, అనస్తీసియా విభాగానికి చెందిన డాక్టర్ ఉమాదేవి ,డాక్టర్ డాక్టర్ శ్రీ కళ్యాణి, చర్మవ్యాధి విభాగానికి చెందిన డాక్టర్ ఏ. జనార్ధన్, ఈఎన్టి విభాగానికి చెందిన డాక్టర్ బి చిన్న లింగన్న, ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ శ్రీ రాఘవేంద్రారెడ్డి, కంటి వైద్య విభాగానికి చెందిన డాక్టర్ మన్సూర్ నజీర్ , జనరల్ సర్జరీ విభాగానికి చెందిన ఐ రాజేష్, స్త్రీ వ్యాధి విభాగానికి చెందిన డాక్టర్ ఎం. ప్రశాంతి, పల్మనాలజిస్ట్ విభాగానికి చెందిన డాక్టర్ లక్ష్మి, ఫ్యామిలీ కాన్సెప్ట్ డాక్టర్స్ డాక్టర్ ఎన్. రంగస్వామి డాక్టర్ పి. వెంకటేష్ డాక్టర్ జగదీష్ చంద్రప్రసాద్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# 4వేల గ్రామాలలో రీసర్వే పూర్తిచేసిన రాష్ట్రంగా ఎపి రికార్డు.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 13:

అతి తక్కువ వ్యవధిలో " వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం" ద్వారా 4,000 గ్రామాలలో ల్యాండ్ రీసర్వే కార్యకలాపాలను పూర్తి చేసిన మొట్ట మొదటి రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ భారత దేశం చరిత్రలో రికార్డును సొంతం చేసుకుంది. భూ యజమానుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ఈ పథకం ప్రారంభం కాగా, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల విశేష ఆదరణను చూరగొంటోంది. ఈ పథకం ఆలంబనగా రాష్ట్ర సర్వే, సెటిల్ మెంట్ విభాగం పది సెంటీమీటర్ల ఖచ్చితత్వంతో భూకమత పటం, గ్రామ పటం, భూ హక్కు పత్రం తదితర భూమి రికార్డులు, అక్షాంశరేఖాంశలతో, డిజిటల్ రూపం లో అందిస్తుండటంతో భూ యజమానులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముందుచూపును అభినందిస్తున్నారు. "వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం" ద్వారా లక్షలాది రూపాయల ప్రభుత్వ వ్యయంతో వ్యవసాయ భూముల సరిహద్దులలో ఉచితంగా భూ రక్ష సర్వే రాళ్ళు ఏర్పాటు చేయటమే కాక, ట్యాంపరింగ్ కు అవకాశం లేని భూమి రికార్డులు సిద్ధం అవుతున్నాయి.

పూర్తి పారదర్శకతతో రాష్ట్రంలో జరుగుతున్న ఈ పథకం ఫలితంగా భూ యజమానికి తెలియకుండా భూమి రికార్డులో ఎటువంటి మార్పులు చేసే అవకాశం ఉండదు. డబుల్ రిజిస్ట్రేషన్ల సమస్య అసలే ఉత్పన్నం కాదు. గ్రామ సచివాలయాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా ఇప్పటికే సేవలు అందిస్తున్నాయి. భూమి రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరుగుతూ రిజిస్ట్రేషన్ కు ముందే మ్యుటేషన్, పట్టా సబ్ డివిజన్ ప్రక్రియ సైతం ఈ పథకంలో అంతర్భాగంగా ఉంది. రాష్ట్రంలో రీసర్వే కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రపంచ స్థాయి సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఎయిర్ క్రాఫ్ట్ , హెలికాప్టర్, డ్రోన్, రోవర్, కార్స్ నెట్‌వర్క్ వంటి అత్యంత అధునాతన హైబ్రిడైజ్డ్ సాంకేతికతల సాయంతో రైతుకు స్పష్టమైన సరిహద్దులను అప్పగిస్తున్నారు. ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్‌ల తయారీలో భాగంగా ఎయిర్ క్రాఫ్ట్, హెలికాప్టర్, డ్రోన్‌లు వినియోగిస్తుండగా, కార్స్ నెట్‌వర్క్, రోవర్లు తదితర అంశాలను గ్రౌండ్ ట్రూథింగ్, గ్రౌండ్ వాలిడేషన్ కోసం ఉపయోగిస్తున్నారు. డ్రోన్ ఫ్లై వివరాలను పరిశీలిస్తే మొత్తం రాష్ట్రంలో మొత్తం 17,595 గ్రామాలు ఉండగా, డ్రోన్ ఫ్లై వర్తించని గ్రామాలు 4135 ఉన్నాయి. నికరంగా 13,460 గ్రామాలలో పూర్తి కావాలసి ఉండగా, వాటిలో 12,836 గ్రామాలలో ఈ ప్రక్రియ పూర్తి అయ్యింది. అంటే 95శాతం గ్రామాలలో పూర్తి కాగా, కేవలం ఐదు శాతం గ్రామాలలో మాత్రమే డ్రోన్ ఫ్లై మిగిలిఉంది. ఇలా మిగిలిన 624 గ్రామాలలో అక్టోబరు 15 నాటికి డ్రోన్ ఫ్లై పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సర్వే , సెటిల్ మెంట్, భూమి రికార్డులు కమీషన్ సిద్దార్థ జైన్ ఈ సందర్భంగా తెలిపారు.

తొలిదశ నిర్ధేశించుకున్న 2000 గ్రామాల పరంగా మంచి పురోగతి నమోదు అయ్యింది. రెండు లక్షల మ్యుటేషన్లు ఈ గ్రామాలలో జరిగాయి. 4.3 లక్షల కొత్త సర్వే సబ్ డివిజన్లు సృష్టించబడ్డాయి. 19,000 సరిహద్దు వివాదాలు పరిష్కరించారు. 25 లక్షల సరిహద్దు రాళ్లు పాతారు. 7.8 లక్షల బిహెచ్ పిలను పంపిణీ చేసారు. రెండో దశ రెండు వేల గ్రామాలలో సైతం గణనీయంగా విజయాలు నమోదు అయ్యాయి. 2.69 లక్షల మ్యుటేషన్లు పూర్తి కాగా, 4.4 లక్షల వరకు కొత్తగా సర్వే సబ్ డివిజన్లు సృష్టించబడ్డాయి. 26,000 సరిహద్దు వివాదాలు పరిష్కారానికి నోచుకున్నాయి. ముఖ్యమంత్రి మార్గనిర్దేశకత్వంలో త్వరిత గతిన సర్వే ఫలాలను రైతులకు అందించాలన్న ధ్యేయంతో ముందడుగు వేస్తున్నామని సిద్దార్థ జైన్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 30 నాటికి 25.31 లక్షలు స్టోన్స్ ప్లాంటేషన్స్, 8.5 లక్షల భూ హక్కు పత్రాలు పూర్తి చేయాలన్న లక్ష్యం కలిగి ఉన్నామన్నారు. అక్టోబరు 15 నాటికి అన్నిగ్రామ సచివాలయాలలో రిజిస్టేషన్ల ప్రకియ ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

"వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్షా పథకం " ఎన్ టి ఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం లో 2020 డిసెంబరు 21 న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించగా, దాదాపు 100 సంవత్సరాల తర్వాత దేశంలో సమగ్ర రీసర్వేను చేపట్టిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. భూ హక్కు పత్రం ద్వారా భద్రతను నిర్ధారణ, భూ రక్షా సర్వే రాళ్ళు ద్వారా సరిహద్దు భద్రత కల్పిస్తున్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు భూ రికార్డులను జిపిఎస్ కోఆర్డినేట్‌లు, ప్రత్యేక ఐడి నంబర్, క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తోంది. తొలిసారిగా భూరక్ష సర్వే రాళ్ల ఖర్చు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. రెవెన్యూ, సర్వే, పంచాయత్ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ శాఖల సహకారంతో ఈ ప్రాజెక్ట్ చురుకుగా సాగుతోంది. వ్యవసాయ భూములతో పాటు గ్రామ స్థలాలు, మునిసిపల్ భూములను కూడా మొదటిసారిగా సర్వే చేసి, గృహస్థులందరికీ యాజమాన్య ధృవీకరణ పత్రం కూడా జారీ చేస్తున్నారు.

పట్టాదార్లు వ్యక్తిగతంగా రీసర్వేకు ప్రక్రియకు హాజరు కాలేని పక్షంలో, వారికి రీసర్వేకు హాజరయ్యేందుకు విభిన్న అవకాశాలు అందుబాటులో ఉంచారు. వాట్సాప్ వీడియో కాల్, జూమ్, ఏదైనా ఇతర వీడియో దృశ్య శ్రవణ మాధ్యమ సాంకేతికతల ద్వారా రీసర్వే బృందాలు రైతుల స్టేట్‌మెంట్‌లను రికార్డ్ చేస్తున్నాయి. మరోవైపు సర్వే, ఆర్ఓఆర్ చట్టం కింద ఉన్న అన్ని అవకాశాలను రైతులు వినియోగించుకునే వెసులుబాటు ఉంది. భూమికి సంబంధించిన అన్ని సేవలు ఏకీకృతం కాగా, ఏక గవాక్ష విధానంలోకి వచ్చాయి. గ్రామ సచివాలయంలో సమీకృత సర్వే, రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ సేవలను అందించడం దేశంలోనే ఇదే మొదటిసారి అని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఏపీ రీసర్వే ప్రాజెక్ట్ భారతదేశంలోని అనేక రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తోంది. ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ మన అధికారులచే ఇతర రాస్ట్రాల వారికి రీ-సర్వే శిక్షణలను ఇప్పిస్తుండటం ప్రత్యేకత. సర్వే డిపార్ట్‌మెంట్ 32 డ్రోన్‌లను కొనుగోలు చేసి, 104 మంది సర్వేయర్లకు పైలట్‌లుగా శిక్షణ ఇచ్చి స్వతంత్రంగా డ్రోన్ ఫ్లై నిర్వహిస్తు%శీ%ది. 3,240 జిఎన్ఎస్ఎస్ రోవర్లను కూడా కొనుగోలు చేసి రీసర్వేలో ఉపయోగిస్తున్నారు.

# జైల్లో చంద్రబాబును కలిసిన న్యాయమూర్తి సిద్ధార్థ లూద్ర.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 13:

సిల్క్ స్కామ్ లో అరెస్ట్ అయిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆయన తరపున వాదనలు వినిపిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిద్ధార్థ లూద్ర బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు రాజమండ్రి కేంద్ర కారాగారం లో చంద్రబాబును కలిశారు. చంద్రబాబుతో ములాఖత్ సమయంలో కోర్టులో జరిగిన పరిణామాలను చంద్రబాబుకు ఆయన వివరించారని తెలుస్తోంది. అలాగే, బెయిల్ పిటిషన్, కస్టడీ పిటిషన్ అంశాలపై వారి మధ్య చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. సిద్ధార్థ లూథ్రా సాయంత్రం కేంద్రకారాగారం వద్దకు రాగానే పోలీసులు ఆయన కారును గేటు బయట ఆపేశారు. దీంతో ఆయన కారు దిగి లోపలకు నడుచుకుంటూ వెళ్లారు.

మరోవైపు చంద్రబాబు జైల్లో ఆయన భద్రతపై కుటుంబ సభ్యులు, టిడిపి శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. చంద్రబాబు భద్రత గురించి భువనేశ్వరి కూడా ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఉన్న స్నేహ బ్లాక్ ను జైళ్ల శాఖ డీఐజీ పరిశీలించారు. చంద్రబాబుకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. మరోవైపు జైల్లో చంద్రబాబుకు ఐదుగురు సిబ్బందితో భద్రతను కల్పిస్తున్నారు. ఆయనకు ఒక సహాయకుడిని కూడా నియమించారు.

# నిప్పులాంటిమనిషి చంద్రబాబు

**-టిడిపి రాష్ట్ర కార్యదర్శి. -ప్రొద్దుటూరు పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్**



ఆంధ్ర ప్రగతి ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13:

టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిప్పులాంటిమనిషి అనిటిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు టిడిపి పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్ అన్నారు.చంద్రబాబుకు సంఘీభావంగా ప్రొద్దుటూరులో టిడిపి నిరసన దీక్షలు అసెంబ్లీ ఇంచార్జి డాక్టర్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకునిగా ఏవిఆర్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ నిప్పులాంటి మనిషి చంద్రబాబు అక్రమ అరెస్టుకు జగన్ ప్రభుత్వానికి మూల్యం తప్పదని ధ్వజమెత్తారు.చంద్రబాబుపై మోపిన అక్రమ కేసులు అరెస్టులు చూసీ తెలుగు ప్రజల గుండె తరుక్కుపోతున్నదని అన్నారు.చంద్రబాబు అరెస్టును జాతీయ నాయకులందరూ ఖండిస్తున్నారని, ఇది చంద్రబాబు పరిపాలన దక్షతకు నిరసనమని పేర్కొన్నారు.పక్కా ప్రణాళికల ప్రకారమే చంద్రబాబు పాపులారిటి తగ్గించేందుకే..... వరస కేసులు మోపి వైసిపి నాయకులు రాక్షసానందం పొందుతున్నారనిఅన్నారు.జ్ఞానం లేని మంత్రులకు ఏం తెలుస్తుంది స్కిల్ డెవలప్మెంట్ అంటే అని ప్రశ్నించారు.సీఎం జగన్ డిక్టేటర్ పాలనపై..... ప్రజలు ఎదురు తిరగాలని పిలుపునిచ్చారు.శాంతియుతంగా నిరసనలు చేస్తున్న టిడిపి శ్రేణులపై ఆంక్షల విధిస్తూ..... అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేకానందను భారీ మెజారిటీ తో గెలుపుంచుకుంటాం

**- కమలమ్మ కాలనీ వాసుల తీర్మానం**



,, కుత్బుల్లాపూర్:

కె.పి. వివేకానంద ని ముచ్చటగా మూడవసారి బారి మెజారిటీతో ఎమ్మెల్యేగా గెల్పించుకుంటాం అని కమలమ్మ కాలనీ వాసులు తీర్మానం చేసారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 125 గాజులరామారం డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీలో ప్రగతి యాత్రలో భాగంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద పాదయాత్ర చేసారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన రోడ్లు, డ్రైనేజ్ వంటి అభివృద్ధి పనులు పరిశీలించారు. అదే విధంగా సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాగా అక్కడక్కడా నెలకొన్న భూగర్భ డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అక్కడే ఉన్న అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కాలనీ అభివృద్ధే తమ ధ్యేయం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటూ తన సహాయ సహకారాలు అందిస్తూ మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వారి మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలియజేస్తూ కె.పి. వివేకానంద ని ముచ్చటగా మూడవసారి బారి మెజారిటీతో ఎమ్మెల్యేగా గెల్పించుకుంటాం అని ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రమణ రెడ్డి, జనరల్ సెక్రటరీ సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, కమలాకర్, హుస్సేన్, సింగారం మల్లేష్, నవాబ్, ఇబ్రహీం ఖాన్,దూలప్ప, చెట్ల వెంకటేష్, మహేష్, దిలీప్, మూస ఖాన్, నగేష్, మహిళ అధ్యక్షురాలు సంధ్య రెడ్డి, మామి, ఫర్జానా, లక్ష్మి, పార్వతి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాం

కూకట్ పల్లి:

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 10 లక్షల రూపాయలు మంజూరు చేపించుకోవలి అంటే ఎమ్మెల్యేలు నాన కష్టాలు పడేవారనీ, ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్వర్యంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్పల్లి డివిజన్లో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తో కలిసి 32 వ రోజు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర నిర్వహించారు. వెంకట్రావు నగర్, ప్రకాష్ నగర్, శాంతి నగర్ పలు కాలనీలలో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి డివిజన్ లో పలు కాలనీలు లోతట్టు లో ఉండడం వలన భారీ వర్షాలు సంభవించినప్పుడు వర్షపు నీరు, డ్రైనేజీ నీరు కాలనీలలో రావడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. మంత్రి కేటీఆర్ సహకరంతో అధికారుల సమక్షంలో రిటర్నింగ్ వాల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీరుని నాళాలోకి వెళ్లేలా ప్రణాళికలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూకట్ పల్లిలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఈ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. డివిజన్ లో 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరతగతిన పూర్తి చేస్తామన్నారు.

# నిజాంపేటలో కుప్పకూలిన రెండంతస్తులు...

కుత్బుల్లాపూర్:

నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో రెండు అంతస్తులు ఒక్కసారిగా కుప్ప కూలాయి. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఆర్ఐ కాలనీలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నిర్మాణంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెలిపింది. ఒకటో స్లాబ్ క్యూరింగ్ సరిగా చేయకపోవడం, వెంటనే రెండో స్లాబ్ వేయడం, రెండో స్లాబ్ కూడా బరువు తాళలేక కుప్పకూలిందని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు.

